# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 360 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.04.05.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## పాక్‌పై దాడులకు ప్లాన్ రెడీ ఇండియా చేసేది ఇదే!



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 3

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ ఆక్రమిత కశ్మీర్ చుట్టూ మళ్లీ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం భారత్, పాకిస్థాన్ ఉగ్రదాడి ఘటనకు సంబంధించిన చర్యల్లో భాగంగా ఈ ప్రాంతాన్ని ప్రధానంగా గమనిస్తున్నాయి. భారత్ దృష్టిలో పాక్ ఆక్రమిత కశ్మీర్ కేవలం వివాదిత ప్రాంతమే కాక, ఉగ్రవాద శిబిరాలకు ఆధారంగా మారిన స్థలం కూడా. అదే కారణంగా భారత సైన్యం ఈ ప్రాంతంపై దాడికి సిద్ధమవుతోందన్న ప్రచారం ఊపందుకుంది. ఇటీవల పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న మదరసాలు, శిక్షణ కేంద్రాలు మొదటి లక్ష్యాలుగా మారనున్నాయన్న వార్తలు వస్తున్నాయి. పాక్ నుంచి వచ్చే ఉగ్రవాదులు ఇదే ప్రాంతాల నుంచి భారత్‌లోకి చొరబడి దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో, భారత భద్రతా సంస్థలు ఇప్పటికే ఆచూకీలు సేకరిస్తున్నాయని తెలుస్తోంది. మరోవైపు పాక్ కూడా ఈ ప్రాంతాల్లో తన సైన్యాన్ని మోహరించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇతివరకు పాక్ తన అధీనంలోని అజాద్ కశ్మీర్, గిల్గిట్-బాల్టిస్తాన్‌లను స్వతంత్రంగా ప్రాజెక్ట్ చేస్తూ వచ్చినా, వాస్తవానికి ఆ పరిపాలన అంతా ఇస్లామాబాద్ చేతుల్లోనే ఉండటం, ప్రజాస్వామ్య పరమైన స్వేచ్ఛలు లేవన్న ఆరోపణలు స్థిరంగా ఉన్నాయి. గిల్గిట్-బాల్టిస్తాన్ వంటి ప్రాంతాలు వ్యూహాత్మకంగా చాలా కీలకంగా ఉండటంతో, పాక్ వాటిని స్వతంత్ర రాష్ట్రంగా గుర్తించేందుకు పావులు కదుపుతోంది. భారత్ మాత్రం ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇలాంటి సమయంలో పహల్గాం దాడి చోటుచేసుకోవడంతో, భారత్ ప్రతీకార మూడ్‌లో ఉందని స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతీకార చర్యల భాగంగా భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదిరే అవకాశముంది. ఇదే సమయంలో ప్రపంచ దేశాలు కూడా సరిహద్దు వద్ద నెలకొన్న పరిణామాలపై తీవ్ర శ్రద్ధ పెట్టినట్టుగా కనిపిస్తోంది. పి ఓ కేపై భారత్ సైనిక చర్య చేపడితే, అది కేవలం ఆ ప్రాంతపు భద్రత పరమైన ప్రాధాన్యత మాత్రమే కాదు, రాజకీయంగా కూడా పాక్‌పై భారీ ఒత్తిడిగా మారే అవకాశముంది.

## ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

**ఇంటి విస్తీర్ణం 400-600చ.అ. మధ్య ఉంటేనే అర్హులు**

**ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు**

**ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి**

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 3 :

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2, లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.

5 నుంచి 20వ తేదీవరకు..

గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు





సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.

నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు..

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ / ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.

## కులగణనతోనే దేశంలోని దళిత, గిరిజన, వెనకబడిన వర్గాలకు సరైన న్యాయం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 3

కులగణనపై కేంద్రం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది సీఎం రేవంత్ నాయకత్వంలో కులగణన పూర్తి చేసి తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచింది బీసీ లకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ఆమోదించి అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## ఇవాళ ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 3

ప్రతి సంవత్సరం మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1993 నుంచి ఐక్యరాజ్యసమితి మీడియా స్వేచ్ఛపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పత్రికా స్వేచ్ఛ పట్ల నిబద్ధతను గౌరవించాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలకు ఈ దినోత్సవం గుర్తుచేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనావేయడం, దాన్ని పరిరక్షించడం, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం వంటివి పత్రికా స్వేచ్ఛ దినోత్సవ లక్ష్యాలు. జర్నలిజం ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం. ఒక సంఘటన, కుంభకోణం వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసి ప్రజలకు వెల్లడించే ప్రయత్నంలో ప్రాణాలను పణంగా పెట్టిన జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారు. వారి కృషిని అభినందించే ప్రయత్నమే ఈ దినోత్సవ కీలక ఉద్దేశంగా చెప్పవచ్చు. ఈ ఏడాది ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం లక్ష్యాలను పరిగణనలోకి తీసుకుంటే.. మీడియా స్వేచ్ఛ ప్రాథమిక సూత్రాలను ప్రోత్సహించడం,




ప్రపంచవ్యాప్తంగా మీడియా స్వతంత్ర స్థితిని అంచనావేయడం, జర్నలిస్టులు, మీడియా నిపుణులను వారి వృత్తి నిర్వహణలో ఎదురయ్యే దాడుల నుంచి రక్షించడం మీద ప్రధానంగా దృష్టి సారించడం జరిగింది. సెన్సార్షిప్, బెదిరింపులు, వేధింపులు, జైలుశిక్ష, హింసవంటి వాటిని ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు అండగా నిలిచి అవగాహన కల్పించడం మరో ముఖ్యవిధిగా నిర్ణయించారు. సత్యాన్వేషణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల జ్ఞాపకాలను మననం చేసుకుని ప్రపంచ పత్రికా దినోత్సవం సందర్భంగా వారికి నివాళి అర్పిస్తారు.






## విశాఖ సిగలో మరో మణిహారం మధురవాడలో యూనిట్ మాల్



విశాఖపట్నం నివాస్ న్యూస్ మే 3

దేశవ్యాప్తంగా చేనేత, హస్తకళలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన యూనిటీ మాల్ ను విశాఖలోని మధురవాడలో నిర్మించనున్నారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మే 2న (శుక్రవారం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యూనిటీ మాల్ నిర్మాణానికి వర్చువల్గా శంకుస్థాపన చేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా, మరో కీలక నిర్మాణానికి విశాఖ వేదిక కానుంది. జి4లో నిర్మాణం కానుంది.

## భారత్ పేరు వింటేనే సగం చస్తారు

### ప్రాణ భయంతో గజ గజ వణుకుతున్న పాకిస్తాన్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 03

జమ్మూ కాశ్మీర్‌లోని పహ ల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం తీసుకున్న కఠిన వైఖరి కారణంగా పాకిస్తాన్‌లో భయానక వాతావరణం నెలకొంది. అమెరికా భారత దేశానికి పూర్తి మద్దతు ఇవ్వడంతో ఒక్కసారిగా షాక్ అయిన పాకిస్తాన్ ఇప్పుడు చైనా, గల్ఫ్ దేశాల నుండి సహాయం కోసం అర్థి స్తోంది. పాకిస్తాన్ కఠినమైన చర్యలు తీసుకుంది. పి ఓ కే లో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. భారతదేశం పీఓకేపై దాడి చేస్తుందని పాకిస్తాన్ భయపడుతోంది. అందుకే పీఓకేలో బాణసంచా కాల్చడాన్ని నిషేధించింది. జీలం వ్యాలీలో లౌడ్ స్పీక ర్లను ప్లే చేయడంపై కూడా నిషేధం ఉంది. పాకిస్తాన్ పీఓకేలో దాదాపు 1000 మదర్సాలను మూసి వేసింది. అన్ని ప్రజా కార్య కలాపాలను నిషేధించింది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారతదేశ రాఫెల్ యుద్ధ విమానాలను విమర్శిస్తూ, 'అది రాఫెల్ అయినా లేదా రాఫెల్ మామ అయినా, మేము సిద్ధంగా ఉన్నాము' అని అన్నారు. పాకిస్తాన్ సైన్యం నైతిక స్థైర్యం చాలా ఎక్కువగా ఉందని, భారతదేశం ఏదైనా చర్య తీసుకుంటే, దానికి తగిన సమాధానం ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా ప్రకటనలను బట్టి దాడి ఖాయమని స్పష్టమవుతోం దని ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ సలహాదారు రాణా సనావుల్లా అన్నారు. పాకిస్తాన్ ప్రధాన మంత్రి సమన్వయకర్త రాణా



ఎహ్సాన్ అఫ్జల్ ఖాన్ కూడా భారత్ కు వార్నింగ్ ఇచ్చాడు. పాకిస్తాన్ వెంటనే చైనా రాయబారి జియాంగ్ జాడాంగ్‌ను కలిసి సహాయం కోరింది. ఇది చైనా నుండి 40 వీటి-4 ట్యాంకులను కూడా ఆర్డర్ చేసింది. ప్రస్తుతం పాకిస్తాన్ వద్ద 350 వీటి-4 ట్యాంకులు ఉన్నాయి. కానీ భారతదేశ బలం ముందు అవి సరిపో వు. పాకిస్తాన్ నాయకులు బెదిరింపులు జారీ చేస్తుండవచ్చు, కానీ భారత్ నుండి వచ్చే ఒత్తిడి కారణంగా పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. పహల్గామ్ దాడి తర్వాత, ఉగ్రవాదులకు గుణపాఠం నేర్పడం ఖాయమని భారత్ గట్టి వార్నింగే ఇచ్చింది. ఈ నేపథ్యంలో పిఓకే లో అత్యవసర పరిస్థితి, నిషేధం వంటి చర్యలు భారత్ తదుపరి అడుగు గురించి పాకిస్తాన్ ఎంత భయపడుతుందో చూస్తేనే తెలుస్తుంది.




క్యాప్స్టోన్ ఫెసిలిటీస్ మేనేజ్మెంట్, సంగారెడ్డి

సెక్యూరిటీ గార్డు, సెక్యూరిటీ సూపర్‌వైజర్ సౌకర్యాల నిర్వహణ కొరకై ఉద్యోగ అవకాశం. అభ్యర్థుల అర్హతలు: పురుషులకు కనీసం 173 సెం.మీ ఎత్తు, వయస్సు 21 నుండి 40 సంవత్సరాలు, అర్హత 10వ తరగతి,తెలుగు హిందీ మాట్లాడగల్గాలి, 12 గంటల డ్యూటీ, నెల జీతం 21 వేలు, ఇంటర్వ్యూలు కొనసాగుతున్నవి ఆసక్తికలవారు సంప్రదించండి ఫోన్ : 8328221697, 9948528888

# మహా నగరంలో మహిళలకు రక్షణ ఏది?



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 03

షీ టీం నిఘా పటిష్ట భద్రత వ్యవస్థలో ఉన్న మహిళలకు రక్షణ ఏది? ఇప్పుడు హైదరాబాదు నగరం మహిళల రక్షణ విషయంలో భద్రత వ్యవస్థ ఏం చేస్తున్నట్లు.. కామాంధు లు, పోకిరీల ఆగడాలు మితి మీరిపోతున్నాయి. కఠిన చట్టాలు అమలవు తున్నప్పటికీ మహిళలు, యువతులపై లైంగిక వేధిం పులకు పాల్పడుతూనే ఉన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి దారుణం వెలుగు చూసింది. బరితెగించిన కామాంధులు భర్త కళ్లెదుటే భార్యను వేధించారు. అసభ్యకర మాటలతో రెచ్చిపోయారు. నన్నే నీ భర్త అనుకో.. నీ ఫోన్ నెంబర్ ఇవ్వు అంటూ దారికి అడ్డంగా నిలబడి బీరు బాటిళ్లతో ఆకతా యిలు బెదిరింపులకు పాల్పడ్డారు. భర్త, మరిది, ఆడపడుచు తో కలిసి బేగంపేటలోని ఓ పబ్‌కెళ్లి ఇంటికి రాత్రి11: 30కి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ఎస్ ఆర్ నగర్ మెట్రో స్టేషన్ వద్ద భర్తపై ముగ్గురు యువకు లు దాడి చేశారు. వివాహి తను వెంబడించారు. వారి నుంచి తప్పించుకుని డయల్ 100కి ఫోన్ చేశారు బాధితులు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీ సులు ముగ్గురు ఆకతాయి లను అరెస్టు చేశారు. పంజాగుట్టకు చెందిన డి.సంపత్ (28), సందీప్ (28), కూకట్ పల్లికి చెందిన ఉమేష్ (28)లను పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి?



నంద్యాల జిల్లా నివాస్ న్యూస్ మే03

నంద్యాల జిల్లా బేతంచర్ల పట్టణంలో ఘోరం జరిగింది కుక్కల దాడిలో నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేతంచెర్ల పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీలో నివసం ఉంటున్న హుస్సేన్ బాషా, ఆశ దంపతులకు ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు మొహిద్దీన్(4) శుక్రవారం సాయంత్రం మరో బాలుడితో కలిసి ఇంటి దగ్గర ఆడుకుంటున్నాడు. అయితే ఇదే టైమ్ లో ఓకుక్కల గుంపు వీరి దగ్గరికి వచ్చాయి. వెంటనే ఇద్దరు చిన్నారులు పరుగెత్తినా మొహిద్దీన్ మాత్రం కుక్కల దాడికి గురయ్యాడు. గమ నించిన కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడిన బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మొహి ద్దీన్ చనిపోయినట్లుగా వైద్యులు నిర్ధారించారు. కుమారుడి మృతితో తల్లి దండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఈఘటన స్థానికంగా కలకలం రేపింది.

# రెండు ప్రాణాలు తీసిన నిర్లక్ష్యం

**సిబ్బంది నిర్లక్ష్యంమాతా శిశు ఆరోగ్య కేంద్రంలో 8 నెలల గర్భిణీ మృతి**



హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 03

వికారాబాద్ జిల్లా తాండూర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో 8 నెలల గర్భిణీ మృతి పెద్దేముల్ మండలం పాషాపూర్ తండా సుమిత్రా బాయి జైసింగ్ మృతి ఆలస్యంగా చికిత్స అందించడం కారణంగానే మృతి చెందిందని బంధువుల ఆరోపణ నొప్పులతో ఉదయం 5 గంటలకు వచ్చిన పట్టించుకోని వైద్యులు 9 గంటలకు స్టాఫ్ నర్స్ చికిత్స అందించుంది అంటూ ఆరోపిస్తున్న బంధువులు దీంతో అపారమరస్థితిలోకి వెళ్లిపోయిన గర్భిణీ సుమిత్రా బాయి ఆలస్యంగా చికిత్స అందించినందుకే మృతి చెందిందని బంధువులు ఆందోళన జిల్లా మాతా శిశు ఆసుపత్రిలో ఎమర్జెన్సీగా వచ్చిన అన్ని కేసులు ఇలా అవడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

# తెలంగాణ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం ..జూన్ 2 నుంచి క్లాసులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 3

జూనియర్ కళాశాలలు 2025-26 విద్యా సంవ త్సరానికి సంబంధించిన ప్రవేశాల షెడ్యూల్ను ఇంటర్ బోర్డు వెల్లడించింది. మొదటి దశ దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమైంది. విద్యార్థులు మే చివరి వరకూ తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంటర్ ఫస్ట్ ఇయర్) తరగతులు జూన్ 2 నుంచి ప్రారంభం కానున్నాయి. పదో తరగతి ఫలితాలు వెలువడిన వెంటనే విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలల్లో చేరేందుకు ఈ షెడ్యూల్ ఉపయోగపడుతుంది. కళాశాలలు తమ వెబ్ సైట్లలో, నోటీస్ బోర్డులలో పూర్తి వివరాలను అందుబాటులో ఉంచుతాయి. విద్యార్థులు ఆయా కళాశాలల నిబంధనలు, అర్హత ప్రమాణాలను తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచిస్తున్నారు. జూనియర్ కళాశాలలు 2025-26 విద్యా సంవ త్సరానికి సంబంధించిన ప్రవేశాల షెడ్యూల్ను ఇంటర్ బోర్డు వెల్లడించింది. మొదటి దశ దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమైంది. విద్యార్థులు మే చివరి వరకూ తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంటర్ ఫస్ట్ ఇయర్) తరగతులు జూన్ 2 నుంచి ప్రారంభం కానున్నాయి. పదో తరగతి ఫలితాలు వెలువడిన వెంటనే విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలల్లో చేరేందుకు ఈ షెడ్యూల్ ఉపయోగపడుతుంది. కళాశాలలు తమ వెబ్ సైట్లలో, నోటీస్ బోర్డులలో పూర్తి వివరాలను అందుబాటులో ఉంచుతాయి. విద్యార్థులు ఆయా కళాశాలల నిబంధనలు, అర్హత ప్రమాణాలను తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచిస్తున్నారు.

# ఏపీలో నేటి నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు


**మొత్తం 89 పోస్టులకు జరుగనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు**



అమరావతి నివాస్ న్యూస్ మే 03

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రూపు 1 సర్వీస్ పోస్టుల భర్తీకి 2023 నోటిఫికేషన్ జారీ చెయ్యగా ఇప్పటికే ప్రిలిమినరీ పరీక్షలు పూర్త య్యాయి, ఇక మెయిన్స్ పరీక్షలు ఈరోజు నుండి మొదలుకానున్నాయి ఏపీ లో ఇవాల్టి నుంచి ఈ నెల 9వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 89 పోస్టులకు జరగనున్న గ్రూప్-1 మెయి న్స్ పరీక్షలు.. ఉదయం 8:30 నుంచి 9:30 వరకూ పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుంది. అలాగే, 15 నిముషాల అదనపు అవకాశంతో 9:45 వరకూ పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఇస్తారు. హాల్ టికెట్, ఒక గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే లోపలికి అనుమతి ఇవ్వనున్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవు అని అధికారులు తెలిపారు. అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు జిల్లాలలో పద మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొదటి రోజు తెలుగు అర్హత సాధించే పరీక్ష ఉండనుంది. మొత్తం అభ్యర్థులు 4,496 మంది ఉండగా, విశాఖపట్నంలో 1190 మంది, విజయ వాడలో 1801 మంది, తిరుపతిలో 911 మంది, అనంతపురంలో 594 మంది చొప్పున అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారు. ఇక, విశాఖలో 2, విజయ వాడలో 6, తిరు తిలో 3, అనంతపురంలో 2 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

# నేటి నుంచి జూన్ 6 వరకు తెలంగాణ హైకోర్టుకు వేసవి సెలవులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 3

సెలవుల నేపథ్యంలో స్పెషల్ బెంచ్‌ల ఏర్పాటు హైకోర్టులో 5 బెంచ్‌లతో అత్యవసర కేసుల విచారణ.

# ఆంజనేయ స్వామి విగ్రహ.ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం టై రోడ్ చెక్ పోస్ట్ వద్ద శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం లో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ సందర్భంగా పంచలోహ విగ్రహాలకు జలాభిషేకం చేసిన ఎమ్మెల్యే అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద పండితులు గౌరవ ఎమ్మెల్యే ని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజప్ప గౌడ, రవికుమార్, కున్ని నాగేందర్,హనుమంతు, నాగేశ్వరరావు ,విజయ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పేదోడి ఇంటికి రూ. 5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికేట్ల అందజేత**

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

నివాస్ న్యూస్ ప్రతినిధి ఈ ఏడాది 22 వేల కోట్ల రూపాయిలతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం హైదరాబాద్ భారతదేశంలో పేదలకు ఇంత పెద్ద ఎత్తున రూ. 5 లక్షలతో సంవత్సరానికి నాలుగున్నర లక్షల ఇండ్లు నిర్మిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ఏడాది 22 వేల కోట్ల రూపాయిలతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని ఇందుకు సంబంధించి మరికొద్దిరోజుల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేస్తామని ఇప్పటికే పైలట్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు హౌసింగ్ కార్పొరేషన్ లో అవుట్ సోర్సింగ్ లో నియామకమైన 350 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ న్యాక్.లో ఆరు రోజుల పాటు శిక్షణ పొందారు. శనివారం నాడు న్యాక్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శిక్షణ పొందిన ఇంజనీర్లకు సర్టిఫికేట్లను అందజేశారు ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అవినీతికి ఆస్కారం లేకుండా నిజాయితీ నిబద్ధతతో పనిచేసి పేదవాడి చిరకాల కోరిక నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగస్వాములు కావాలని అసిస్టెంట్ ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు. ఎంపికైన 350 మంది ఇంజనీర్లలో 45 శాతం మహిళలే ఉ ఒడడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఎన్ని వత్తిళ్లు వచ్చినా కూడా మెరిట్ పద్ధతిలోనే ఎంపిక చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏ సంక్షేమ పథకం కింద ఒక్క లబ్దిదారునికి 5 లక్షల రూపాయిలు ఇస్తున్న పథకం లేదని అన్నారు. ఇండ్ల పథకాల్లో కూడా కేంద్రం ఇస్తున్న నిధులతోనే అన్ని రాష్ట్రాలు సరిపెడుతున్నాయని కానీ తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ప్రభుత్వం 5 లక్షల రూపాయిలతో 400 చదరపు



అడుగులకు తగ్గకుండా ఇండ్లను లబ్దిదారుడే నిర్మించుకునేలా పథకాన్ని రూపొందించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం కొద్దిరోజుల్లోనే నాలుగు లక్షల మంది జాబితా ఫైనల్ చేయబోతున్నామని విధుల్లో చేరిన వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్లు ఈ జాబితాలపై దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలు, వత్తిళ్లకు గురికాకుండా అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల చెల్లింపుల్లో ఎలాంటి మధ్యవర్తులు ప్రమేయానికి ఆస్కారం లేకుండా ఉండేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉ పయోగిస్తున్నామని తెలిపారు. వివిధ దశల్లో నిర్మాణం పూర్తి చేసుకున్నలబ్గిదారులకు ప్రతిసోమవారం చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. నిర్మాణ రంగంలో తనకు ఉన్న అనుభవంతో తక్కువ ఖర్చు, నాణ్యతతో ఇండ్లను నిర్మించడానికి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందని యువ ఇంజనీర్లు కూడా ఈ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించి లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు.

పదోన్నతులు పొందిన 21 మందికి సర్టిఫికేట్లు అందజేత

స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులు పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించారు.వీరికి మంత్రి పదోన్నతి పొందిన సర్టిఫికేట్లను అందజేశారు.

# తప్పు ఎవరిది?

**సింహాచలం ప్రమాద ఘటనపై నేడు ప్రభుత్వానికి త్రిసభ్య కమిటీ నివేదిక**

విశాఖ జిల్లా నివాస్ న్యూస్ మే 03 :

విశాఖ జిల్లా సింహాచలంలో చందనోత్సవం రోజున గోడకూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్న కూటమి ప్రభుత్వం త్రిసభ్య కమిటీ వేసి విచారణ చేపట్టింది. ఇందులో పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేస్ కుమార్, ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణ , ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు ఉన్నారు. అయితే, ఈ కమిటీ సభ్యులు సింహాచలంలో పర్యటించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అధికారులు, కాంట్రాక్టర్, ఇతర సిబ్బందిని విచారించారు. దుర్ఘటనకు బాధ్యులు ఎవరన్న కోణం లో త్రిసభ్య కమిటీ లోతుగా దర్యాప్తు చేసింది.రెండు రోజులపాటు జరిగిన ఈ విచారణలో.. ఆలయ, టూరిజం, జిల్లా అధికారులతోపాటు సహాయక చర్యల్లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసులతో కూడా కమిటీ సభ్యులు మాట్లాడారు. అయితే, విచారణ నివేదికను ఇవాళ అమరా వతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు త్రిసభ్య కమిటీ అందజేయ నుంది. ఎలాంటి అనుమ తులు లేకుండా ఈ గోడ నిర్మాణం చేపట్టినట్లు కమిటీ గుర్తించింది. అంతా నోటిమాట మీద హడావి డిగా చేశారని కమిటీ తే ల్చింది. గోడ వద్ద శాంపిల్స్ కమిటీ సేకరించింది. 2022 డిసెంబర్ లో ప్రసాద్ స్కీంలో భాగంగా కేంద్రం రూ.54కోట్లు మంజూరు చేసింది. రెండేళ్లలో



పూర్తికావాల్సిన పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఆ నిధులతోనే ఆ గోడ నిర్మాణం చేసినట్లు కమిటీ గుర్తించింది. అయితే, నిర్మాణంపై అధికారులు తలోమాట చెప్పినట్లు తెలిసింది. ప్రమాద ఘటన తరువాత మరో టెండర్ పిలిచిన ఏపీటీడీసీ. అన్ని వివరాలతో ఇవాళ త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

# నరసాపురం మున్సిపల్ శానిటరీ వర్కర్స్ కి న్యాయ అవగాహన సదస్సు.




నరసాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి నరసాపురం మండల న్యాయ దేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ శానిటరీ వర్కర్స్ కి నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమానికి స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్క శ్రామికుడు కార్మిక చట్టాలను, ఉచిత న్యాయ సహాయం గురించి తెలుసుకోవాలని,. విధి నిర్వహణ లో పడి పిల్లల పట్ల బాధ్యతను వీడకూడదన్నారు. బాల కార్మికులు తారసపడితే వెంటనే శిశు సంక్షేమ అధికారికి గాని న్యాయ సేవావాదికార సంస్థకు గాని తెలపాలన్నారు. అందరూ సంక్షేమ పదకాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు.

.ఈ కార్యక్రమంలో ప్యానెల్ లాయర్స్ కె. చిట్టి పద్మజ, కె. శిరీష, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ,శానిటరీ వర్కర్స్ , వార్డ్ సచివాలయం కార్యదర్శులు పి ఎల్ వి లు ప్రతిభారాజీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు పుట్టలేదు అని భార్య మమతను ఉరి వేసి హత్య చేసిన భర్త మహేందర్



**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ మే 3**

వరకట్నం, సంతానం లేదని భర్త, అత్తమామలు, కుటుంబసభ్యుల వేధింపులు భార్యను ఇంటికి తీసుకెళ్లి గత నెల 24న హత్యచేసిన భర్త హత్య అనంతరం భార్య కనిపించట్లేదని పీఎస్‌లో ఫిర్యాదు నిందితుడు మహేందర్ ఇంట్లో నుండి దుర్వాసన రావటంతో అనుమానించిన స్థానికులు కుళ్ళిన స్థితిలో బయటపడ్డ మమత మృతదేహం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొడిమ్యాల పోలీసులు.

## జిల్లా కలెక్టర్ ను విమర్శించడం సరికాదు మంత్రి సీతక్కను బదనాం చేస్తే సహించేది లేదు



**మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 3**

మండలంలోని గొల్లగూడెంలో ఇసుక క్వారీ నిర్వహణ కోసం పెసా గ్రామ సభ ఏర్పాటు విషయంపై రమణక్కపేట గ్రామానికి చెందిన కొంతమంది టబీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ ను విమర్శించడం సరికాదని రెండు ఊర్ల మధ్య వున్నా గొడవ ను కలెక్టర్ గారి ఎంక్వైరి చేపిస్తున్నారు అని రమనక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని రమణక్కపేట ఏర్పాటు చేసిన విలేఖలు సమావేశంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావు మాట్లాడుతూ భూభారతి, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలపై అధికారులు ఉంటే కావాలనే కలెక్టర్ పై బురద చల్లడం సరికాదన్నారు. ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి సీతక్కకు ప్రజల్లో మరింత ఆదరణ వస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కావాలనే మంత్రి సీతక్కపై కూడా పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ పై ఆరోపణ చేసే వారు తమ స్థాయి ఏంటో తెలుసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ పై, మంత్రి సీతక్క పై ఆరోపణ చేసిన బీఆర్ఎస్ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## నాకు ఒక బాంబు ఇవ్వండి పాకిస్తాన్‌పై సూసైడ్ బాంబు దాడి చేస్తా

**కర్ణాటక కాంగ్రెస్ మంత్రి జమీర్ అహ్మద్ సంచలన వ్యాఖ్యలు**



**కర్ణాటక/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 3**

మా కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్‌తో సంబంధమే లేదు. యుద్ధం వస్తే నేను రెడీగా ఉన్నామోదీ, షా నాకో సూసైడ్ బాంబ్ ఇస్తే నా ఒంటికి కట్టుకుని పోయి పాకిస్తాన్ మీద దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నా

## ధాన్యం కొనుగోలులో యూ టర్న్..!

ఏలూరు :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం యూ టర్న్ తీసుకుంది.రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామంటూ ఖరీఫ్‌లో ముందుకు సాగిన ప్రభుత్వం, రబీలో మాత్రంఅందుకు విరుద్ధంగా60శాతం ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తామని భీష్మించుకుని కూర్చుంది. టార్గెట్లు పూర్తయిపోయాయంటూ పలు రైతుసేవా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడంతో రైతులు రోడ్డెక్కి ఆందోళనలకు దిగుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ధాన్యం కొనుగోలులో ఎటువంటిఇబ్బందులూఉండవని చెప్పినకూటమిసర్కార్ అరకొరగా ధాన్యంకొనుగోలు చేపట్టడంపై అధికారపార్టీకి చెందిన టిడిపి,జనసేన నాయకులు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కుతున్నారు.ఏలూరు జిల్లాలోధాన్యం ఎక్కువగా పండే ఉంగుటూరు, నిడమర్రుమండలాల్లోపరిస్థితిమరింత దారుణంగా ఉంది.మిగిలినమండలాల్లోనూధాన్యంకొనుగోలులోతీవ్ర ఆటంకాలు కన్పిస్తున్నాయి.ఖరీఫ్‌లోఏలూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు80వేల ఎకరాల్లోరైతులు వరిసాగు చేపట్టారు.

## నిష్పాక్షిక జర్నలిజంతో బలమైన ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉంటూ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 3**

ప్రభుత్వానికి మరియు ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్ట్ సోదరా, సోదరీమణులకు అంతర్జాతీయ జర్నలిజం స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు మరియు అభినందనలు సూర్య భాయ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి

## ఏపీలో ఐసెట్ 2025 హాల్ టికెట్ విడుదల



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 3**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్స రానికి సంబంధించి యూనివర్సిటీలు, అనుబంధ కాలేజీల్లో ఫుల్ టైమ్ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకై నిర్వహించే ఇంటి గ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ - ఏపీ ఐసెట్ 2025 రాష్ట్ర వ్యాప్తంగా మే 7వ తేదీన నిర్వహించనున్నారు. అయితే తాజాగా ఈ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు విడుదల య్యాయి. డౌన్‌లోడ్ చేసుకోవడానికి డైరెక్ట్ లింక్ ఇదే. ఈ ఏడాదికి ఐసెట్ 2025 ప్రవేశ పరీక్ష విశాఖ పట్నంలోని ఆంధ్ర యూనివ ర్సిటీ నిర్వహిస్తోంది. ఇక ఏపీ ఐసెట్ 2025 ప్రవేశ పరీక్ష మే 7వ తేదీన నిర్వహిస్తారు. ఈ ఐసెట్ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మే 7వ తేదీన మొత్తం రెండు షిఫ్టులలో ఏపీ ఐసెట్ 2025 పరీక్ష ఉంటుంది. ఆరోజు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సెకండ్ షిఫ్ట్ పరీక్ష ఉంటుంది. పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

## పుట్టినరోజు మొక్కలను బహుమతిగా ఇవ్వండి మరియు నాటండి



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకృతి హరిత దీక్ష మరియు గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకులు, సింగరేణియన్ కె.ఎన్ రాజశేఖర్ ప్రముఖుల పుట్టిన రోజు పెళ్ళి రోజు సందర్భంగా మొక్కలు నాటడం మరియు ప్రతి రోజు ఓ మొక్కను నాటడం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రకృతి హరిత దీక్ష గౌరవ సభ్యులు,యంగ్ ఇండియన్ సేవా పురస్కార అవార్డు గ్రహీత,సమాజ సేవకుడు, ప్రకృతి ప్రేమికులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని ఆంగ్ల ఉపాధ్యాయులు బాలు నాయక్ పుట్టినరోజు సందర్భంగా శనివారం మొక్కలు నాటి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు బహుమతిగా మొక్కలు ఇవ్వడం ఒక మంచి ఆలోచన.అవి అందం,ఆరోగ్య ప్రయోజనాలు మరియు పర్యావరణానికి సహాయపడతాయని ప్రకృతి ప్రేమికుడు మొక్కల కళ్యాణ్ పుట్టినరోజు బహుమతిగా ఓ మొక్కను బాలు నాయక్ కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రోజు ఓ మొక్క ను నాటుతూ యువతకు ఆదర్శంగా ఉన్న కళ్యాణ్ ను ఆయన అభినందించారు

## రెండు నెలల ఆహారం నిల్వ చేసుకోండి పీఓకేలో ప్రజలకు అలర్ట్

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 3**




పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణ నెలకొంది. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పి ఓ కే పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆహారం నిల్వ చేసుకోవాలంటూ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం చేసింది. "రెండు నెలలకు సరిపడా ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు సూచనలు చేశాం" అని చౌధ్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం వెల్లడించారు. అలాగే స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసింది. ఆహారం, ఔషధాలు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు ఈ మొత్తాన్ని కేటాయించినట్లు ఉల్‌హక్ తెలిపారు.

పహల్గాం ఘటన.. పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్స్..?

స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీఓకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్- ఆ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగపడే ప్రదేశంగానే పీఓకేను పాక్ చూస్తోంది. పీఓకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ కరవవుతోంది. దివాళ అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు, వరుస ఉగ్రదాడులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ భారత్ అనుకూలవాదం వినిపిస్తోంది. కాగా, భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ ఇటీవల మాట్లాడుతూ.. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

## చనిపోతూ ఆరుగురి ప్రాణాలు కాపాడిన వరంగల్ యువకుడు





**Press Release from Jeevandan Telangana**

Date: 02-05-2025.

Mr. Banoth Ramana S/o Banoth Devender, 20 years old resident of Nilagiri swamy Thanda, Wardhannapet, Warangal, Telangana. He was a driver. While traveling on a two-wheeler, he was suddenly hit by a tractor on 27th April 2025. Immediately family members took him to private hospital in Hyderabad, after emergency treatment patient was declared brain dead on 1st May 2025 at 09:05 PM.

Mr. Banoth Ramana's wife (Mrs. Kalyani ) made the
his Kidneys, Liver, Heart & Corneas helping **Six patients** in

**Donated Organs:**

- Kidneys - 02
- Liver - 01
- Heart -01
- Corneas – 02

**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మే 3**

వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన రమణ(25) ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్‌కు గురయ్యాడు దీంతో రమణ అవయవదానానికి కుటుంబసభ్యులు ముందుకొచ్చారు రమణ కళ్ళు, కిడ్నీలు, గుండెను సేకరించి ఆరుగురి ప్రాణాలు నిలబెట్టినట్లు జీవన్ దాన్ తెలంగాణ పేర్కొంది

## అమరావతి రాజధాని నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్న ప్రభుత్వం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 3**



ప్రధాని చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడం తో పనులు వేగవంతం చేస్తున్న సర్కార్. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ చర్చలు సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్,హాఫీజ్ కాంట్రాక్టర్స్,ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశం ఐదు ఐకానిక్ టవర్లు,అసెంబ్లీ,హై కోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు ఆయా భవనాల డిజైన్లు ను మంత్రి,అధికారులకు వివరించిన ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు.

## వడ్ల కొనుగోలులో భారీ గోల్మాల్ కుంభకోణానికి తెరలేపిన పిఎసియస్ అధికారులు ,

**నివాస న్యూస్ ప్రతినిది**



నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ , కృష్ణ మండలాలు తెలంగాణ, కర్ణాటక మధ్య లాస్ట్ బార్డర్! అదే అనువుగా చూసుకోని వడ్ల కోనుగోలులో ఎవరి వాటా వాళ్ళు పంచుకుంటున్నారు, టోకెన్ రాయడం దగ్గర్నుంచి బిల్లు కొట్టేంత వరకు మొత్తం అవినీతిమయంగా మారిపోయింది. వడ్లు కొనుగోలు!టోకన్స్ రాసే ఏఈఓ నుంచి బిల్లు పంపించే కంప్యూటర్ ఆపరేటర్ వరకు అన్ని అన్ని ముడుపులే! లేదంటే బిల్లు పడదు? టోకన్లు తీసుకొని సంచులు రావాలంటే అక్కడున్న పిఎసిఎస్ అధికారులకు ముడుపులు లేదా అండదండాలు ఉండాలి. లేదంటే? సంచులు రావు? వచ్చిన సంచులు నింపి లారీ కోసం ఎదురు చూస్తే! లారీల కాంట్రాక్టర్కు ముడుపులు లేదా డ్రైవర్లు లారీకి 5000 నుంచి 10000 వరకు డిమాండ్ చేస్తున్నారు. పోనీ లారీలో మన వరి బస్తాలు రైస్ మిల్లుకు వెళ్లాలంటే పిఎసిఎస్ అధికారులకు ముడుపులు ఉండాలి. లేదా వారం రోజుల వరకు వరి ధాన్యం లారీలో రోడ్డు మీద ఆగాల్సిందే. వరి ధాన్యం మిల్లుకు అందిన వెంటనే మళ్లీ ట్రక్ షిట్ రాయాలంటే మళ్లీ పిఎసిఎస్ అధికారులకు ముడుపులు కావాలి, మళ్లీ రైస్ మిల్లర్ నుంచి ట్రక్ షీట్ రావాలి అంటే కాంట్రాక్టర్, రైస్ మిల్లర్, పిఎసిఎస్ అధికారులకు ముడుపులు అందాలి. అదీ అయిపోయిన తర్వాత మళ్లీ రైతుల యొక్క వడ్ల పైసలు పడాలంటే మళ్లీ పిఎసిఎస్ అధికారులకు ముడుపులు ముట్టాలి లేదంటే కాగితాలు పక్కకు నెట్టేస్తారు! ఇది వీళ్ళ నిర్వాకం? దీన్ని అడిగేవాడు లేడు? అడిగినవారికి పైసలు తొందరగా వేయిస్తున్నారు. రాజకీయ నాయకులకు, పెద్ద పెద్ద కులాల వారికి, డబ్బున్న బడా బాబులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, విలేకరులకు మాత్రం పిఎసిఎస్ అధికారులు తమను కాపాడుకోవడం కోసం వీరందరికీ సహకరిస్తూ అన్ని సహకారాలు అందిస్తూ రైతులను నిలువునా ముంచేస్తున్నారు. ఒక రైతును నిలువునా ముంచేస్తున్న పిఎసిఎస్ అధికారులకు, మిల్లర్లకు, కాంట్రాక్టర్లకు, ప్రభుత్వ అధికారులకు, పాత్రికేయ మిత్రులకు, అన్ని చూస్తూ ఉన్నా ప్రభుత్వానికి ఇంతనైనా సిగ్గుందా! రైతులు కష్టపడి పండించిన పంటపై వారి నెత్తుటి రక్తాన్ని భాగాలుగా విభజించుకొని తాగుతున్న మీలాంటి నీచపు మనుషులు పిఎసిఎస్ అధికారులకు, మిల్లర్లు, కాంట్రాక్టర్లు , ప్రభుత్వ అధికారులు, పాతికేయ మిత్రులు బుద్ధుందా! రైతుల ఉసురు ఊరికే పోదు? దేశాన్ని ద్రోహం చేస్తే దేశద్రోహులుగా మిగులుతారు! నోటి నిండా అన్నం పెట్టిన రైతు కడుపులో వెన్నుపోటు పొడిచిన మీమాలను ఈ జాతికి భారతజాతికి.అక్రమ సంతానంగా ఈ చరిత్రలో మిగిలిపోతారు గుర్తుంచుకోండి. మరో ముఖ్యమైన విషయం టాక్టర్ లో తీసుకువెళ్లిన వరి ధాన్యం ఇట్టి కిరాయిని మిల్లర్లు మరియు కాంట్రాక్టర్లు వాళ్లే బిల్లులు చేసుకుంటున్నారు, ట్రాక్టర్ తీసుకువెళ్లిన రైతు తనే సొంతంగా పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ టాక్టర్ల కిరాయిని మిల్లర్లు కాంట్రాక్టర్ కలిసి పంచుకుంటున్నారు. వీటన్నిటిమీద ఇక్కడున్న స్థానిక ప్రజాప్రతినిధి మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కి ఇవన్నీ తెలియకుండా దాచిపెడుతున్న అధికారులు. ఇట్టిపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

# "ఆరోపణలతో కాదు..!

## ఆత్మపరిశీలనతో ముందుకెళ్ళాలి.!"
## కాంగ్రెస్ కల్లోలం వల్ల ప్రత్యర్థులకు లాభం..?
## పూర్వాపరాలపై చైతన్యం అవసరం..!



**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ మే 3:**

తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల చోటుచేసుకున్న అనేక ఆరోపణలు, నేతల మధ్య విభేదాలు ఇప్పుడు ప్రత్యర్థి పార్టీలకు అవకాశాలుగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా మ్యూజికల్ నియోజకవర్గంలో పురుమల్ల శ్రీనివాస్‌ను లక్ష్యంగా తీసుకుని పెట్టిన ఫిర్యాదుల నేపథ్యాన్ని విశ్లేషిస్తేఇది వ్యక్తిగత వ్యతిరేకతలకు ఆలంబనగా మారిన అభాసమేనని చర్చ సాగుతోంది. "పార్టీలో విమర్శల వేదిక వదిలి, వేరే వేదికలపై ఆరోపణలు తేల్చే ప్రయత్నం పార్టీ విలువలకు మచ్చతెస్తుంది" అని పౌర సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే రాష్ట్రంలో పునర్నిర్మాణ దశలో ఉంది. ఇలాంటి సంక్షోభాల వల్ల పార్టీ క్రమంగా భూమిలోపలికి జారిపోనూ అవకాశం ఉందని అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ హెచ్చరిస్తున్నారు. "నమ్మకం కోల్పోయిన నాయకత్వం – గెలుపు దిశలో నడవదు" అనే వాక్యాన్ని గుర్తు చేస్తూ, స్థానిక సంస్థల్లోని క్రియాశీల నాయకుల్ని రక్షించకపోతేవారు వేరే పార్టీల వైపు మొగ్గుచూపే ప్రమాదం ఉందని విశ్లేషణ. ఇది తటస్థంగా చూస్తేవోటర్లలో పార్టీపై నమ్మకాన్ని కోల్పోయే దశకు చేర్చే ప్రమాదం ఉంటుంది. "అర్థంలేని కుట్రలతో కాదు – అర్థవంతమైన ఏకతాతో పార్టీ ముందుకు సాగాలి!" పార్టీ లోపలి వ్యవహారాలు లోపలే పరిష్కరించాలి. అదే కాంగ్రెస్ గొప్పతనం. అంతర్గత సమస్యలను మీడియా వేదికగా తీర్చిదిద్దడం వల్ల కలిసికట్టుగా ఉండాల్సిన నేతల మధ్యే విభేదాలు పెరిగే ప్రమాదం ఉంది.

"ఒక్కో ఆరోపణ పక్క పార్టీలకు బలం – ఒక్కో చింతన కాంగ్రెస్‌కు దిక్సూచి!"

కాంగ్రెస్‌ను భవిష్యత్తులో బలంగా నిలబెట్టాలంటే, ఒకరికొకరు తోడుగా నిలబడే సంస్కృతి మళ్లీ పునరుద్ధరించాల్సిందే. అన్నింటికన్నా ముఖ్యంగా – ప్రతి నేతను చిన్న చూపుతో చూడకుండా, విశ్వాసంతో, సమన్వయంతో నడవాలన్నదే సామూహిక ఆకాంక్ష. "నాయకుడి పరాజయం ఒక్కరికి కాదు – పార్టీ మొత్తం తలవంచుతుంది." "పార్టీని బలపర్చాలంటే వ్యక్తిగత దురభిప్రాయాలకు చెక్ పెట్టాలి." "పరిశీలించండి – విచారణ జరపండి కానీ పార్టీ పునాది కదిలిపోకుండా చూసుకోండి!"

# "కలాన్ని ముట్టడిస్తే..! ప్రజాస్వామ్యమే చీకటిలోకి..!"

**జర్నలిస్టుల గొంతు నొక్కితే..! ప్రజల స్వేచ్ఛేశ్వాస బానిసలోకి..!**

**" ప్రజలకు న్యాయం - అక్షరంతోనే వెలుగులోకి" ..!**

**చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు - 916281212482**

ALL INDIA E-NEWSPAPER JOURNALIST UNION AIEJU



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 3**

ఒక స్పష్టమైన హెచ్చరికను చేశారు:

"కలం ఆగితే – కాంతి ఆగుతుంది!"

ఫోర్త్ ఎస్టేట్ అంటే – జనగళానికి నిలువెత్తు అద్దం

ప్రభుత్వాలు మారతాయి పాలకులు వస్తారు పోతారు కానీ కలాన్ని మట్టిలో నెట్టే ప్రయత్నాలు ప్రజాస్వామ్యాన్ని మట్టిలో కలపగలవు. ఒక సమాజం ఎంత వితర్కశీలంగా, జవాబుదారీతనంతో ఉందో అన్నది అక్కడి జర్నలిజం స్వేచ్ఛ ద్వారా తెలుస్తుంది.

కలాన్ని దాడి చేస్తే, అది ఓ వ్యక్తిపై దాడి కాదు అది
సత్యం పై దాడి, ప్రజల న్యాయంపై దాడి.
జర్నలిస్టు సత్యవాది యోధుడు
తుపాకీ లేదు, బలగాలు లేవు – కానీ ఒక కలం ఉంటుంది అతని చేతిలో.
ఆ కలం ధర్మాన్ని పలుకుతుంది
అన్యాయాన్ని నిలదీయగలదు
పౌరుల గళానికి బలంగా మారుతుంది.

ఇప్పటికీ దేశం మొత్తం మీద జర్నలిస్టులపై దాడులు, అరెస్టులు, బెదిరింపులు పెరిగిపోతున్న నేపథ్యంలో ఒక విషయం మాత్రం స్పష్టం:


సత్యాన్ని మాటల్లో పలికించగల శక్తి కలిగిన వారిపైనే వ్యవస్థ భయపడుతుంది.
కలాన్ని రక్షించాలి అంటే ప్రజలే ముందుకు రావాలి
ఈ సమాజంలో జర్నలిస్టు ఒక్కరే ధర్మ యోధుడు కాదు.
వారిపై జరిగే దాడులను మౌనంగా వీక్షించడం అంటే
పరిపాలనలో అన్యాయం జరిగేందుకు సహకరించడమే.
జర్నలిస్టులను అణచివేయాలనుకుంటే
ఆ అణచివేతలో మన స్వేచ్ఛ కూడా చుట్టేస్తుంది.
కలాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజలదే.
రాజకీయాలు అనేవి తాత్కాలికం కలం శాశ్వతం
పార్టీలు వస్తాయి, పాలకులు మారతారు
కానీ ఒక జర్నలిస్టు రాసిన మాట
పుస్తకాలల్లో నిలుస్తుంది
పాతికేళ్ల తర్వాత కూడా వేదంగా పలుకుతుంది.
అధికార ధృకృథం కోసం కాకుండా, ప్రజల హక్కుల కోసం నిలిచే కలమే
ఇతిహాసాన్ని చెక్కగల శక్తి.
చుంచు కుమార్ సందేశం:
"జర్నలిస్టు అనేది ప్రభుత్వానికి అద్దం – ప్రజల హృదయానికి పులి.
ప్రజల బాధను ప్రభుత్వ కళ్ళకు చూపే వారధి.
కలాన్ని కాపాడండి – ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి.
సత్యం బాగోతం కాదు – బాధ్యత."
ప్రజలే రక్షకులు – కలానికి కాంతి కావాలి
కలం మౌనమైతే – ప్రజాస్వామ్యం మూగవుతుంది.
అక్షరం ఆగితే – ప్రజల శ్వాస ఆగుతుంది.
కలాన్ని నమ్మండి. కలాన్ని కాపాడండి. కలంతోనే ప్రజల న్యాయం సాధ్యం.

# పరీక్ష రాసి వస్తుండగా రోడ్డు ప్రమాదం అక్కాచెల్లెళ్లు దుర్మరణం

**నిర్మల్ జిల్లా నివాస్ న్యూస్ మే 3**

కూతుళ్ళ కడసారి చూపులకు నోచుకోకుండా మలేషియాలో చిక్కుకుపోయిన తండ్రి రెడ్డి నాయక్ స్పందించి రెడ్డి నాయక్‌తో ఫోన్లో మాట్లాడిన కేటీఆర్.. స్వదేశానికి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు రెడ్డి నాయక్ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు హాజరైన ఖానాపూర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ నిర్మల్ జిల్లా పెంబి మండలం లోతర్య తండాకు చెందిన బాణావత్ సుగుణ, రెడ్డి నాయక్‌ల కూతురు మంజుల(17), హైదరాబాద్‌లో ఎఫ్-ఎస్ ఈ టిప్రవేశ పరీక్ష రాసేందుకు అక్క అశ్విని(19)తో కలిసి వెళ్ళింది పరీక్ష అనంతరం ఇంటికి తిరిగి వస్తుండగా, వీరు ప్రయాణిస్తున్న కారు కల్వర్టును ఢీకొట్టింది.. ఈ ప్రమాదంలో అక్కాచెల్లెళ్లు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు వీరి తండ్రి రెడ్డి నాయక్ మూడేళ్ళ క్రితం మలేషియాలో పని చేయడానికి వెళ్ళగా, అక్కడ కంపెనీ మోసం చేయడంతో కూలి పని చేస్తున్నాడు కూతుళ్ళ మరణవార్త విన్న రెడ్డి నాయక్ ఇంటికి తిరిగి వచ్చేందుకు ఆర్థిక స్తోమత లేదని విలపించాడు దీనిపై స్పందించిన కేటీఆర్, రెడ్డి నాయక్‌తో ఫోన్లో మాట్లాడగా కూతుళ్లను కడసారి చూడలేకపోతున్నానని కన్నీళ్ళు పెట్టుకున్నాడు దీంతో రెడ్డి నాయక్‌ని ఇంటికి తీసుకొచ్చేందుకు కేటీఆర్ టీం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.





# కిష్టారెడ్డిపేటలో 1వ సర్వేనెంబర్ గల భూమిని కాపాడండి

**-అమీన్పూర్ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత**

**-1వ సర్వేనెంబర్ గల భూమి కబ్జాకు గురి**

**-కిష్టారెడ్డిపేట్ దళిత వాడ సంఘ నాయకుల ఆరోపణ..**





**అమీన్పూర్: మే 3 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

కిష్టారెడ్డిపేట గ్రామంలోని 1వ సర్వే నెంబరు గల భూమిని కాపాడాలంటూ మండల తహసిల్దార్ కి వినతి పత్రం కిష్టారెడ్డిపేట దళిత వాడ నాయకులు ప్రజా ప్రతినిధులు అందజేయడం జరిగింది. సుమారు 60 సంవత్సరాల నుండి మాల మాదిగ దళితవాడ నాయకుల సమాధులు ఉంటున్న 1వ సర్వే నెంబర్ యొక్క స్థలాన్ని కొందరు మైనార్టీ, కటిక సోదరులు కలిసి ఆ యొక్క స్థలాన్ని అర్థరాత్రి సమయంలో జెసిబి తో ఆ యొక్క సమాధులను తొలగించడం జరిగింది. దళితవాడ సంఘ నాయకులు వెంటనే చేరుకొని ఆ యొక్క అన్యక్రాంతమైన భూమిని వెంటనే కాపాడాలని గ్రామ పెద్దలను సైతం కోరుతూ మండల అధికారి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇట్టి విషయంపై తహసిల్దార్ వెంటనే స్పందించి సమాచారం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బందిని వెంటనే స్థలం పరిశీలించేందుకు పంపించి హద్దులు నిర్ణయించి వాటి యొక్క రెండు రోజుల్లో స్థలం యొక్క వివాదాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి ఎవరిది వారికి తేల్చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్పుల కృష్ణ, టీ మాణిక్యం, బి రాములు, కృష్ణ, చీమలదారి ముత్యాలు, జంగులు, కే దుర్గయ్య, బి అశోక్, నర్సింగరావు, బిక్షపతి, శివ ప్రకాష్, దుర్గయ్య, దర్శన్, బాబురావు, మురళి, ప్రశాంత్, చిట్టి ప్రవీణ్, చిన్న, బి రాజు, శ్రీకాంత్, రామస్వామి, బి రవి, రాందాస్, ఈ లింగం, అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నీట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు గౌతమ్





**మేడ్చల్ జిల్లా మే 03,నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

కూకట్ పల్లిలోని జెఎన్ టియు కాలేజీలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టరు గౌతమ్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు సులువుగా తెలిసేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రతి పరీక్షా హాలులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు పార్కింగ్ కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థుల హాల్ టికెట్లను పరిశీలించి ఎగ్జామ్ సెంటర్లోకి పంపాలన్నారు. మెడికల్ కిట్లు,అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన ఏర్పాట్లన్ని సజావుగా పూర్తి చేసారా అని కలెక్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జెఎన్ టియు వైస్ ప్రిన్సిపల్ పద్మజ.అధికారులు, ఆర్డీవో శ్యాంప్రకాష్ పోలీసు అధికారులు, పరీక్షా కేంద్రాలకు డ్యూటీ మేజిస్ట్రేట్లుగా నియమించిన కూకట్ పల్లి,దుండిగల్, బాలానగర్, మూడు చింతలపల్లి, ఘట్కేసర్, మల్కాజిగిరి తహసీల్దార్లు పాల్గొన్నారు.

# శ్రద్ధా డీ-అడిక్షన్ సెంటర్ / రిహాబిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ...





**మేడ్చల్ జిల్లా మే 03,నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

నల్గొండ జిల్లాకు చెందిన 33 సంవత్సరాల పాండు నాయక్ అనే రోగి మరణించిన సంఘటన నేపథ్యంలో వచ్చిన వార్తల ఆధారంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరీ మరియు జిల్లా మహిళా అభివృద్ధి మరియు బాలల సంక్షేమ శాఖలకు చెందిన అధికారుల బృందం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని పర్వతాపూర్, మేడిపల్లి , మల్లికార్జున నగర్‌లోని డోర్ నం. 1-83 వద్ద ఉన్న శ్రద్ధా డీ-అడిక్షన్ సెంటర్ / రిహాబిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ కేంద్రాన్ని అనుమతులు లేకుండా శ్రీ మధు కుమార్ కొర్లపాటి నిర్వహిస్తున్నట్లు తేలింది. ఇతనికి ఎటువంటి వైద్య అర్హతలు లేవు. తనిఖీలో ఈ కేంద్రం అవసరమైన అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. తనిఖీ సమయంలో కేంద్రంలో మొత్తం 17 మంది రోగులకు అనధికార వ్యక్తులచే చికిత్స జరుగుతున్నట్లు గుర్తించారు. వెంటనే వారి తల్లిదండ్రులు/సంరక్షకులను సంప్రదించి, రోగులను వారికి అప్పగించారు. అందులో ఇద్దరిని వారి కుటుంబ సభ్యుల సమ్మతితో ఇతర అనుమతిప్రాప్త కేంద్రాలకు తరలించారు. అర్హత కలిగిన వైద్యులు ఉన్నారని తప్పుడు ప్రచారం చేస్తూ, వ్యసనం, మానసిక ఆరోగ్య సమస్యలు లేదా శారీరక గాయాల నుండి కోలుకోవడానికి పేషెంట్లకు మందులు, ఇంజెక్షన్లు ఇవ్వడం ద్వారా బెడ్‌లతో కూడిన సౌకర్యంలో చికిత్స అందిస్తున్నట్లు గుర్తించారు. ఇది అనధికారికంగా క్లినిక్/ఆసుపత్రిగా నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రూల్స్, 2013లోని రూల్ 8(2)(9) (జీ ఓ మ్ ఎస్ నం.129, తేదీ: 08.08.2013) క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టంలోని సెక్షన్లు 9, 11, 12(2) ఉల్లంఘించి, రిజిస్ట్రేషన్ లేకుండా డీ-అడిక్షన్ సెంటర్ నడపడం, అర్హత కలిగిన వైద్య నిపుణులు లేకపోవడం, అలాగే శిక్షణ పొందిన డాక్టర్లు లేదా నర్సింగ్/పారామెడికల్ సిబ్బంది లేకుండానే ఈ కేంద్రం నిర్వహించడం జరిగింది పై వాస్తవాల ఆధారంగా, అనధికార మరియు చట్టవిరుద్ధ వైద్య పద్ధతుల వల్ల ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు, శ్రద్ధా డీ-అడిక్షన్ సెంటర్ / రిహాబిలిటేషన్ సెంటర్‌ను, శ్రీ మధు కుమార్ కొర్లపాటి నిర్వహణలో ఉన్న ప్రాంగణాన్ని తక్షణమే సీజ్ చేయడం జరిగింది. ప్రజలు ఇలాంటి అనధికారిక కేంద్రాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అర్హత కలిగిన వైద్యులు మరియు రిజిస్టర్డ్ సంస్థలను మాత్రమే ఆశ్రయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (కీసర డివిజన్) డా. సత్యవతి, జిల్లా మహిళా అభివృద్ధి మరియు బాలల సంక్షేమ శాఖ సీడీపిఓ స్వాతి, సూపర్వైజర్ వెంకటేశ్వర రెడ్డి , సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 మెయిన్స్ ప్రారంభం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : గ్రూప్-1 మెయిన్ పరీక్షలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) శనివారం ప్రారంభించింది. మొత్తం 89 పోస్టుల భర్తీకి ఈ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా 13 కేంద్రాల్లో జరగుతున్నాయి. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన 4496 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. విశాఖపట్నంలో 2, విజయవాడలో 6, తిరుపతిలో 3, అనంతపురంలో 2 చొప్పున పరీక్ష కేంద్రాలను ఎపిపిఎస్‌సి ఏర్పాటు చేసింది. 3న తెలుగు క్వాలిఫైయింగ్ నేచర్ (తెలుగు), 4న క్వాలిఫైయింగ్ నేచర్(ఇంగ్లీష్), 5న పేపర్-1, 6న పేపర్-2, 7న పేపర్-3, 8న పేపర్-4, 9న పేపర్-5 పరీక్షలు జరుగుతాయి. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలను నిర్వహించనున్నారు.

# రెడ్ క్రాస్ సేవలు విస్తృతం చేయాలి : మొగలి వెంకటేశ్వర్లు



భీమవరం:: నివాస్ న్యూస్ ప్రతినిధి మే 3, జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ పి.జి. ఆర్.ఎస్ సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ వార్షిక సర్వసభ్య సమావేశంను జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఎక్కడ ఉన్నా నిస్వార్ధ సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. వరదలు, తుఫాన్లు వంటి విపత్కర సమయాలలో వారు అందించే సేవలు మరువరానివన్నారు. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాలు, ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలు గురించి రెడ్ క్రాస్ సిబ్బందిని అభినందించారు. జిల్లాలో రెడ్ క్రాస్, జిల్లా అధికారులు అందిస్తున్న సేవలకు గుర్తుగా వరుసగా మూడు సంవత్సరాలుగా జిల్లా గోల్డ్ మెడల్ కు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తల సేమియా, ఐ బ్యాంక్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు త్వరలో ఏర్పడే నూతన కమిటీ ఆధ్వర్యంలో జరగాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు సూచించారు. నూతన కమిటీ ఎంపిక ప్రక్రియను త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని డిఆర్ఓ ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో రెడ్ క్రాస్ పశ్చిమగోదావరి జిల్లా శాఖ చైర్మన్ మంతెన శివరామభద్రిరాజు, రెడ్ క్రాస్ జీవిత కాలసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెహెల్గాం హత్యాకాండపై తీవ్ర ఆవేదన..! పాక్ ఉగ్రవాదంపై గట్టి చర్యలు తీసుకోవాలి

## - పిట్టా శ్రీనివాసరెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 3

పెహెల్గాం ప్రాంతంలో అమాయక ప్రజలపై ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది ప్రాణాలను హరించడాన్ని తీవ్రంగా ఖండించిన బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు, సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి, ఇది పాకిస్తాన్ ప్రభుత్వం ప్రేరేపిత ఉగ్రవాదుల ఘోరమైన కిరాతక చర్య అని వ్యాఖ్యానించారు. భారత్ వరుసగా అభివృద్ధి చెందుతూ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడం పాకిస్తాన్‌కు అసహనంగా మారి, ఈర్ష్య, అసూయతో ఈ పాపకార్యానికి పాల్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అత్యంత దుఃఖదాయక ఘటనగా దీనిని పరిగణిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు మద్దతుగా ప్రకటించిన విషయాన్ని స్వాగతిస్తున్నానని శ్రీనివాసరెడ్డి తెలిపారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పి ఓ కే) ని మిలటరీ చర్యల ద్వారా భారత్ స్వాధీనం చేసుకోవాలని, కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

1971లో భారత్ జరిపిన యుద్ధంలో పాకిస్తాన్ ఓడిపోవడం, భారత సైన్యం లాహోర్ వరకు వెళ్ళినా కూడా, పాకిస్తాన్ మారలేదు. భారత్ మద్దతుతో ఏర్పడిన బంగ్లాదేశ్ సైతం నేడు భారత్‌పై విషం కక్కుతుండడం బాధాకరమని పిట్టా శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

సింధూ జలాలపై భారత్ సంపూర్ణ హక్కు కలిగి ఉందని, ఆ జలాలను భారత రైతులకు వ్యవసాయ సాగునీటి రూపంలో అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాక, (పి ఓ కే) భూభాగాన్ని స్వాధీనం చేసుకొని కాశ్మీర్ సమస్యకు చరమగీతం



పాడాలని, పాకిస్తాన్‌ను ఉగ్ర దేశంగా ప్రకటించి, అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి అగ్రదేశాలు, ఐక్యరాజ్య సమితి అన్ని విధాలుగా సహాయ సహకారాలు నిలిపివేయాలని కోరారు. ఈ మేరకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన విజ్ఞప్తి చేస్తూ, దేశ భద్రత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ఇదే సమయమని స్పష్టం చేశారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## రైతులకు 55 వ్యవసాయ యంత్ర పరికరాలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు





భీమవరం : నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రియల్ 3, : వ్యవసాయం అధునాతన సాంకేతిక పద్ధతులను అనుసరించేందుకు రైతులకు యాంత్రీకరణ పరికరాలను అందచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మార్కెట్ యార్డ్ లో భీమవరం నియోజకవర్గ స్థాయిలో 55 వ్యవసాయ యంత్ర పరికరాలను శనివారం ఎమ్మెల్యే అంజిబాబు పంపిణీ చేశారు. ప్రభుత్వం యంత్ర పరికరాలపై సబ్సిడీలు అందిస్తుందని, రైతులు ఈ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యవసాయంలో రైతులకు యంత్ర పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వ్యవసాయ యాంత్రీకరణకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

వ్యవసాయానికి ఉపయోగపడే ట్రాక్టర్లు, పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు వంటి యంత్ర పరికరాలకు ప్రభుత్వం రాయితీపై అందిస్తుందన్నారు. భీమవరం మండలంలో 33 పరికరాలు, వీరవాసరం మండలంలో 22 పరిసరాలు మొత్తం రూ 27 లక్షల 70 వేల రాయితీతో 55 వ్యవసాయ యంత్ర పరికరాలను అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, భీమవరం, వీరవాసరం కుటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిఐటి ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన తలపెట్టిన బంద్ ను జయప్రదం చేయండి.

## -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. వాసుదేవరావు

భీమవరం. నివాస్ న్యూస్ ప్రతినిధి మే 3: నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని,కార్మిక చట్టాలు అమలు చేయాలని ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగులు కార్మికులు పాల్గొనాలని సిఐటియు పిలుపు. ఈనెల 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న అఖిల భారత సమ్మెలో ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు శనివారం నాడు హమాలీ కార్మికుల విస్తృత సమావేశం కే సత్యనారాయణ అధ్యక్షతన సిఐటియు ఆఫీసులో జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు మోడీ ప్రభుత్వం ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న దేశవ్యాప్తంగా 10 జాతీయ కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపు ఇచ్చాయని తెలిపారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు ద్వారా కార్మికుల హక్కులు కాల రాస్తుందని విమర్శించారు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని ఆందోళన వ్యక్తం చేశారు



ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి నిరుద్యోగాన్ని పెంచుతుందన్నారు పెరుగుతున్న ధరలు అరికట్టాలని డిమాండ్ చేశారు హమాలీ కార్మికులకు సమగ్ర కార్మిక చట్టం రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు అసంఘటిత రంగ కార్మికుల పి ఎఫ్,ఈ ఎస్ ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొత్తల సత్యనారాయణ కురిటి సోమేశ్వరరావు కే వెంకట్రావు కడల వెంకటరమణ జై జనార్దన్ రావు సిహెచ్ కోటేశ్వరరావు కామూజు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో జుత్తుగ నాగరాజు జన్మదినోత్సవ వేడుకలు

## పాల్గొన్న డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామ





ఉండి:: నివాస్ న్యూస్ ప్రతినిధి మే 3, ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు జన్మదినోత్సవ వేడుకలు ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అభిమానులు ఆధ్వర్యంలో శనివారం ఉండి వ్యవసాయ మార్కెట్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జుత్తుగ నాగరాజుకు పుష్పగుచ్చం అందజేసి సాలువ కప్పి ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుట్టినరోజు కేకును నాగరాజు చేత కట్ చేయించి రఘురామ కృష్ణంరాజు నాగరాజుకు తినిపించారు అనంతరం ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జుత్తుగ నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ 50వ జన్మదినోత్సవం జరుపుకుంటున్న నాగరాజు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇటువంటి పుట్టిన రోజులు మరొక 50 జరుపుకోవాలని తాను మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. గత ఎన్నికల్లో నాగరాజు నా వెన్నంటే ఉంటూ నా విజయానికి కృషి చేశారని అత్యధిక మెజార్టీ రావడంలో నాగరాజు పాత్ర మరువలేనిదని అటువంటి వ్యక్తి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు నాగరాజు మునుముందు మరెన్నో పదవులను పొందాలని అందుకు నా సహకారం పూర్తిగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ నాగరాజు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని జనసేన పార్టీ అభివృద్ధికి నాగరాజు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అటువంటి వ్యక్తికి మా తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని నాగరాజు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు వారు తెలియజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని జనసేన శ్రేణులు నా పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడం అభినందించదగ్గ విషయమని వారు అన్నారు

ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజుకు క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి కు ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావుకు ఎన్డీఏ ఉమ్మడి కూటమి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రేమతో ఏర్పాటు చేసిన విందును స్వీకరించి వెళ్లవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ ఉమ్మడి కూటమి నాయకులు కార్యకర్తలతో పాటు సీనియర్ నాయకుడు కొత్తపల్లి నాగరాజు, పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, ఉండి తాహసిల్దార్ కావడి నాగార్జున, ఎంపీడీవో ఎస్ రవీంద్ర, ఈవో పి ఆర్ డి సుదర్శన్ రెడ్డి, ఆకివీడు సీఐ జగదీశ్వరరావు ఉండి ఎస్సై మహమ్మద్ నసీరుల్లా తదితరులతోపాటు ఉండి ఏఎంసీ సిబ్బంది అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జుత్తుగ నాగరాజుకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన శ్రేణులు ఆకివీడు, పాలకోడేరు, కాళ్ల, ఉండి మండలాల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఒక్కో మండలానికి ఒక్కో కేకును చొప్పున జుత్తుగ నాగరాజుతో కట్ చేయించి ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఈనెల 20వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు పూర్తి మద్దతు.

## రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు.

భీమవరం,నివాస్ న్యూస్ ప్రతినిధి మే 3 : ఈనెల 20వ తేదీన నాలుగు కార్మిక కోర్టు రద్దు కోసం ట్రేడ్ యూనియన్ల జాయిన్ యాక్షన్ కమిటీ అఖిలభారత సమ్మెకు తిరుగు ఇచ్చిందని ఈ సమ్మెకు మద్దతు తెలియజేస్తూ 20వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో తాసిల్దార్ మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం భీమవరం యూటీఎఫ్ కార్యాలయంలో రైతు కార్మిక వ్యవసాయ కార్మిక కౌలు రైతుల ఉమ్మడి సమావేశం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరే రామ్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా రామ్మోహన్ రాయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు పాల్గొని మాట్లాడారు. వ్యవసాయాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టడం కోసం మార్కెట్లో చట్టం తెస్తుందని అమెరికా నుండి వ్యవసాయ ఉ



త్పత్తులను దిగుమతి కి అగ్రిమెంట్ చేసుకోవడానికి సన్నాహాలు జరుగుతున్నాయని కౌల్దారి చట్టం తీసుకురావాలని ఉ పాదాభివందరికి ఆరు వందల రూపాయలు వేతన ఇవ్వాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని రేపు దీనికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని ఈనెల 20వ తేదీన జరిగే గ్రామీణ హర్తాళ్లకు కార్మికులు రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు ఇతర ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొ నాలని పిలుపునిచ్చారు.

# అన్నదాతల ఆగ్రహం..ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్

ఏలూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం నిలిపేయడంతో రైతులు, కౌలు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో శనివారం రైతు సేవా కేంద్రాలకు తాళాలు వేసి నిరసన తెలిపారు. ఏలూరులో కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు జరపాలని డిమాండ్ చేశారు. తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం పసలపూడిలో రైతు సేవా కేంద్రానికి రైతులు తాళం వేసి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ పిఎస్‌డి.ప్రసాద్ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ప్రతి గింజా కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు లక్ష్యం పూర్తయ్యిందని కొనుగోళ్లను నిలిపివేయడం ఎంతవరకూ సబబు అని రైతులు ప్రశ్నించారు. దళారులకు అమ్ముకుంటే 75 కేజీల బస్తాకు రూ.250 వరకూ నష్టపోతున్నామని తెలిపారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ ఆర్‌ఎస్‌కెల్లో ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడంతో రైతులకు ఇబ్బంది కలిగిన మాట వాస్తమేనన్నారు. ఉన్నతాధికారులతో చర్చించి, సమస్యను పరిష్కరిస్తామని, రైతులకు తక్షణ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో, రైతులు ఆందోళన విరమించారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం జుత్తిగ గ్రామంలోని రైతుసేవా కేంద్రానికి ఎపి కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులు తాళం వేశారు. ధాన్యం మాసూలు చేసి రోజులు గడుస్తున్నా



రైతుసేవా కేంద్రంలో గోనెసంచులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోనె సంచులు వెంటనే ఇవ్వాలని, ధాన్యం తూకాల్లో మోసాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల ఆందోళనతో తహశీల్దార్ వై.రవికుమార్, మండల వ్యవసాయాధికారి ఎ.జ్యోషిల అక్కడికి చేరుకుని వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు మాట్లాడుతూ రైతులు ధాన్యం మాసూలు చేసి రోజుల తరబడి సంచుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు.

# వంగూరు గ్రామంలో అసంఘటిత కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు





ఏలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ శనివారం పెదవేగి మండలం వంగూరు గ్రామంలో అసంఘటిత కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి మీద ఉందని, ఈ దురాచారం గ్రామాలలో ఎక్కువగా జరుగుతుందని కావున ప్రజలు ఈ బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలపైన అవగాహన కలిగించి వీటిని నిరోధించడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే బాల బాలికలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించాలని ఉన్నత చదువులు అభ్యసించినప్పుడే వారికి ఉన్నతమైన జీవితం ఇచ్చిన వారం అవుతామని కావున తల్లిదండ్రులను ప్రభుత్వాలు ఇచ్చే పథకాలను ఉపయోగించుకుని విద్యార్థులను తప్పనిసరిగా ఉన్నతి చదువులు చదివించాలని సూచించారు. అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్త్రీ, పురుషుల వివక్షత తగదని పురుషులతో సమానంగా స్త్రీలకు సమాన వేతనాన్ని చెల్లించాల్సి ఉంటుందని సూచించారు అలాగే కార్మికులకు ఎటువంటి సమస్యలు ఎదురైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి తమ సమస్యలకు పరిష్కారాన్ని తెలుసుకోవచ్చని సూచించారు మరియు కార్యక్రమంలో న్యాయవాది పి రత్నరాజు ప్యానల్ న్యాయవాదులు పి. వెంకటేశ్వరరావు, జి.వి. భాస్కర్, గ్రామ సర్పంచ్ రూత్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలు ఎలాంటి అవకతవకలు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



కృష్ణా : నివాస్ న్యూస్ ప్రతినిధి మే 3: ఈనెల 4 వ తేదీ ఆదివారం జిల్లాలో జరగనున్న నీట్ పరీక్షలు ఎలాంటి అవకతవకలు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో నీట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 4 వ తేదీ ఆదివారం నీట్ పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్లైన్లో నిర్వహించాల్సి ఉందన్నారు. జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, వాటిలో మచిలీపట్నంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, మచిలీపట్నం రుద్రవరంలోని కఅష్ణ విశ్వవిద్యాలయం కళాశాల, గన్నవరంలోని వి ఎస్ ఎస్ టి జాన్స్ హెచ్ ఎస్ ఎస్ ఉన్నాయన్నారు. పరీక్షల నిర్వహణకు నోడల్ అధికారులుగా మచిలీపట్నం గుడివాడ ఆర్డిఓ లను, సహాయ నోడల్ అధికారులుగా మచిలీపట్నం, పెడన, గన్నవరం తహసిల్దారులను, పోలీసు ఇన్స్పెక్టర్లను నియమించామన్నారు. అలాగే ఆ మూడు పరీక్ష కేంద్రాలకు ముగ్గురు పర్యవేక్షకులను, ఇద్దరు సమన్వయకర్తలను నియమించామన్నారు. ఈ పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1096 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11 గంటలకు విద్యార్థులను లోనికి అనుమతించాలని మధ్యాహ్నం 1:30 గంటలకు అన్ని ద్వారాలు మూసివేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పోలీసు అధికారులు సిబ్బంది పరీక్షా కేంద్రానికి ఉదయం 10 గంటల కు చేరుకునేలా సూచనలు జారీ చేయాలన్నారు. విద్యార్థులందరినీ అన్ని విధాల పరిశీలించి పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి తొక్కిసలాట జరగకుండా, రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లోకి నీట్ పరీక్షకు సంబంధించిన అధికారులు,సిబ్బంది, విద్యార్థులను మాత్రమే లోపలికి అనుమతించాలన్నారు. ఈ పరీక్షా కేంద్రాల లోపలికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఎలాంటి అనుమతి లేదని, ఏలాంటి ఇంటర్వ్యూలు గాని, ప్రకటనలు గాని చేయరాదని స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలు ఉన్నటువంటి పెట్టెలను చాలా జాగ్రత్తగా పోలీసు భద్రతతో రవాణా చేయాల్సి ఉందన్నారు. ఆర్డీవోలు తహసిల్దార్లు పరీక్షా కేంద్రాలను శనివారం తనిఖీ చేసి నీట్ మార్గదర్శకాల ప్రకారం అన్ని ఏర్పాట్లు సజావుగా చేశారా లేదా అని గమనించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, పరీక్షా కేంద్రాల సమీపంలో అంతర్జాల కేంద్రాలు గాని జిరాక్స్ కేంద్రాలు గాని మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకుగాను అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సజావుగా చేరుకునే విధంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ఆర్టీసీ బస్సులను నడపాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి కావాల్సినన్నీ మందులను, అంబులెన్స్ ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పర్యవేక్షకులు వారి పరిధిలో ముందుగా అధికారులు ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించి కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు జారీ చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇన్విజిలేటర్లుగా నియమించబడిన ఉపాధ్యాయులందరూ సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ గూగుల్ మీట్లో జిల్లా ఎస్పి ఆర్ గంగాధర్ రావు, అదనపు ఎస్పి వివి నాయుడు, డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం గుడివాడ ఆర్డీవోలు కె.స్వాతి, జి బాలసుబ్రమణ్యం, సి పి డి సి ఎల్ ఎస్ ఇ సత్యానందం ఆర్టీసీ డి పి టి ఓ వాణిశ్రీ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, సమన్వయకర్త కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ హుస్సేన్, మచిలీపట్నం, పెడన, గన్నవరం తహసిల్దార్లు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో మద్యం షాపు వద్ద మహిళలు ఆందోళన



మచిలీపట్నం :నివాస్ న్యూస్ ప్రతినిధి మే 3: మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి గ్రామంలోని శక్తి వైన్స్ వద్ద శనివారం మహిళలు ఆందోళన నిర్వహించారు. నివాస ప్రదేశాలలో వైన్స్ షాపుకు పర్మిషన్ ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి శక్తి వైన్స్ ముందు బైఠాయించి వైన్స్ షాపుకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఇప్పటికే పోతేపల్లిలో నిర్వహిస్తున్న శక్తి వైన్స్ ను తొలగించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, హెూం మంత్రి అనితకు కూడా స్థానికులు ఫిర్యాదు చేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో వైన్ షాప్ ముందు బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. దీంతో వైన్ షాప్ యాజమాన్యంకు స్థానిక మహిళలు మధ్య తీవ్ర చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకోవడంతో ఘర్షణ సద్దుమణిగింది.

# పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాము



గుడ్లవల్లేరు :నివాస్ న్యూస్ ప్రతినిధినియోజకవర్గంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండలంలో విన్నకోట మీడియం డ్రైన్ లో రూ. 32లక్షలతో జరుగుతున్న పూడికతీత పనులను రైతులు మరియు కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా పూడిక పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. దశాబ్దాలుగా పరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కరిస్తున్న రాముకు పరివాహక రైతులు ధన్యవాదాలు తెలియచేశారు. గతంలో రైతులందరం కలిసి కొద్దిపాటి పనులు చేసుకునే వారమని, ఎమ్మెల్యే రాము చొరవతో జరుగుతున్న పూడికతత పనుల వల్ల ముంపు సమస్య తొలగి తమకు అధిక దిగుబడి కూడా లభిస్తుందని చింతలగుంట,కూరాడ, పురిటిపాడు, విన్నకోట, చిన్నగోన్నూరు, పరిసర ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. కూరాడ, విన్నకోట మీడియం డ్రైనేజీలో జరుగుతున్న పూడికతీత పనుల వల్ల 9 కిలోమీటర్ల విస్తీర్ణంలోనీ ఆయికట్టుకు అనేక సమస్యలు తొలగిపోతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ఎన్నికలకు ముందు కాలువల్లో నెలకొన్న సమస్యలతో రైతుల పడుతున్న కష్టాలను చూసిన తాను%ా% కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతాంగ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా పంట కాలువలు మరియు డ్రైనేజీల ఆధునికరణకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నీటి సంఘాల వ్యవస్థను ప్రవేశపెట్టడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో సీజన్ కు ముందే కాలువల్లో పూడికతీత, మరియు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, డ్రైనేజ్ ఏఈ భోగేంద్ర ప్రసాద్ , కూటమి నాయకులు నరేంద్ర, బొర్రా ప్రసాద్, బొర్రా మధుసూదన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎరువుల వాడకంలో పరిశీలన అవసరం




పెనుమంట్ర :నివాస్ న్యూస్ ప్రతినిధి వరి, మొక్కజొన్న వంటి పంటల్లో ఎరువుల వినియోగం సూచనల కంటే చాలా ఎక్కువగా ఉంటోందని, దీనివల్ల రానున్న రోజుల్లో భూసారం తగ్గిపోతుందని, ఎరువుల మోతాదును పున్ణపరిశీలించాల్సిన ఆవశ్యకత పంటల యాజమాన్యం, శాస్త్రవేత్తలపై ఉందని ఆచార్య ఎన్.జి.రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిశోధన సంచాలకులు డాక్టర్ పివి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని మార్టేరు ఫారంలో జరిగిన గోదావరి మండల పరిశోధన, విస్తరణ సలహా మండలి రెండో రోజు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. వరి ప్రధానంగా ఉన్న ప్రాంతాల్లో కోత తరువాత మిగిలిన దుబ్బులను తగలబెడుతున్నారని, సులభంగా కుళ్లిపోయి భూమిలో కలిసిపోయేలా చేయడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న యంత్రాలను గోదావరి మండలంలో పరిశీలించాలని ఆదేశించారు. మొక్కజొన్నకు అధిక మోతాదులో ఎరువులు వినియోగిస్తున్న దృష్ట్యా, మార్కెట్లో ఉన్న అన్ని సంకర రకాలతో పాటు పెద్దాపురం పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు రూపొందించిన కొత్త వంగడాలు కూడా రసాయన ఎరువుల అవసరత కోసం పరిశోధనలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. విస్తరణ సంచాలకులు జి.శివనారాయణ మాట్లాడుతూ గోదావరి మండలంలో సాగుచేస్తున్న పంటలకు విలువ జోడింపు చేసి తద్వారా అధిక ఆదాయం సాధించేలా రైతులను సమయాత్త పరచాలని కోరారు. శాస్త్రవేత్తలు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. వరి ఎగుమతిదారుల సంఘం అధ్యక్షులు బివి.కృష్ణారావు మాట్లాడారు. అనంతరం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, అభ్యుదయ రైతులు ఐదు బృందాలుగా ఏర్పడి వరి, అపరాలు, చెరకు, చిరుధాన్యాలు, యాంత్రీకరణలో సంవత్సరానికి చేపట్టాల్సిన పరిశోధన, విస్తరణ ప్రణాళికను రూపొందించారు.

# సీతకి వయసు తో వచ్చిన కష్టాలు పాపం..!



సీతారామం సినిమా తో తెలుగు లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. హిందీలో ఈమె సినిమాల్లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది.. అంతకు ముందే సీరియల్స్ లో కూడా ఈ అమ్మడు చాలానే పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం దక్కిన స్టార్ డమ్.. సూపర్ హిట్ మాత్రం ఆమెకు ఇన్నాళ్ల సినీ కెరీర్ లో దక్కలేదనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో సీత పాత్రకు అచ్చు గుద్దినట్లుగా అద్భుతంగా సెట్ అవ్వడంతో ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు.. ఇంకా కూడా అవుతూనే ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినీ ఆఫర్లు దక్కించుకుంటున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ఒక పాత్ర కోసం వేశ్య గృహంలో ఉండాల్సి వచ్చిందని చెప్పిన మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. ఇదే సమయంలో ఆమె తన వయసు గురించి కాస్త అసహనంతో మాట్లాడింది. నా వయసు ప్రస్తావన వచ్చిన ప్రతి సారి కూడా చాలా మంది పెళ్లి గురించి అడుగుతూ ఉంటారని.. ప్రేమ లో పడలేదా అంటూ ఆశ్చర్యంగా ఫేస్ పెడతారు అంటూ మృణాల్ పేర్కొంది. నా వయసు 30 ఏళ్లు అంటూ చెప్పగానే మీరు పెళ్లి చేసుకోవాల్సిన సమయం వచ్చినట్లుంది.. పెళ్లి పై మీ యొక్క అభిప్రాయం అంటూ చాలా మంది ప్రశ్నలతో ముంచెత్తుతున్నారు. ఎన్నో సార్లు సమాధానం చెప్పినా కూడా ప్రేమ గురించి నన్ను ఎప్పుడూ ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రేమ గురించి నాకంటూ ఒక అవగాహన ఉందని మృణాల్ పేర్కొంది.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?



బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైసనన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హెూస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ –3రని హెూస్ట చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి –కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్ఫార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# మంచి ఆఫర్లు రాబడుతున్న 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్'



'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియా సర్కిల్స్ లో మంచి సంచలనం సృష్టించింది. చిత్రాన్ని ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మేకర్స్ తమ ప్రయత్నాలను రెట్టింపు చేస్తున్నారు. ఇంతకుముందు విడుదల చేసిన క్రేజీ ట్రైలర్ మరియు ప్రమోషనల్ సాంగ్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇది బయ్యర్ల నుండి మంచి ఆఫర్లు రావడానికి దోహదపడినట్లు సమాచారం. 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ సినిమా ఆంధ్ర నైజాం మరియు సీడెడ్ ఏరియాలకు బయ్యర్లు సుమారు 3 కోట్ల కోట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యునిక్ కాన్సెప్ట్.. ప్రత్యేకమైన కథనం ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా సినిమా ప్రీ క్లైమాక్స్ పార్ట్ ఎప్పుడూ చూడని ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. అలాగే సంగీతం సినిమాటోగ్రఫీ మరియు క్రిస్ప్ ఎడిటింగ్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా మంచి బిజినెస్ డీల్ తో ముగించే అవకాశం ఉందని అనుకోవచ్చు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ లో విశ్వంత్ – మాళవిక సతీషన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ మరియు స్వస్తిక సినిమా బ్యానర్స్ పై నిరంజన్ రెడ్డి – వేణు మాధవ్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

## నివాస్ న్యూస్ సినిమా



ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ రెడ్